Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 | నెల్లూరు 31-1-36 శుక్రవారము. | సం॥ చందా 3-0-0.

సంచిక 46

## ప్రాశ్చాత్య దేశముల క్లిష్ట పరిస్థితులు.

(:)

### యుద్ధమునకు ముందంజవేయ ప్రతిదేశము జంకుట.

#### సూయెజ్ ఆంక్ష.

సమితి ఉపసంఘాలు 29-వ తేదీన జనివాలో సమావేశమైంది. సూయెజ్ ఆంక్షను అమలులో పెట్టుటకు ముందుగా ఫ్రాన్సు, టర్కీ, యూగోస్లేవియా, జెకోస్లోవియా, రుమేనియా, గ్రీసు, స్పెయిను దేశాలతో ఇంగ్లండు పరస్పర సైనిక సహాయ ఒడంబడిక చేసుకొన్నది. సూయెజ్ ఆంక్షను అమలులో పెట్టితే మనలోనీ యేదేశాలతో నైనాసైనగాని దాడివెడలితే అన్ని దేశాలన్నీ ఒక్కటై సహాయం చేయాలని యేర్పాటుజరిగింది సూయెజ్ ఆంక్షను గురించి 8-వ తేదీన చర్చజరుగునని తెలియుచున్నది.

* * *

#### సూయెజ్ ఆంక్షకు కాలయాపనమెందుకు?

ఇప్పుడు ప్రపంచంలో వివిధదేశాల పరిస్థితులు చాలా చిక్కులతో కూడుకొనియున్నవి. ఏదేశం పరపతి యేయుద్ధానికి దిగడానికి యేదేశానికి గుండె ధైర్యం లేకుండా యున్నది ప్రతి దేశం సైనికసన్నాహం, యుద్ధబలం పెంపొందించు కుంటూనే యుండి. ఏదేశం ఎవరివైపు తిరుగుతుందో యని ప్రతిదేశం భయపడుతూయున్నది.

* * *

#### జర్మనీ

ఇప్పటికిమూడు సంవత్సరాలలో యుద్ధ పరికరాలకై హిట్లరు 100 కోట్ల పౌనులు ఖర్చుచేసినాడట. జర్మనీదృష్టి రష్యామీదయుంది. ఫ్రాంసు ఇంగ్లండులతో సఖ్యంగాయుండి రష్యాపై బడాలని జర్మనీ తలంపు

* * *

హిట్లరునకు వలసరాజ్యముల కాంక్ష కలదని బయటపడుచు ది వార్డివిక్కి విద్యాలయమున హిట్లరు ప్రసంగించుచు జర్మనీదేశమునకు నేడు సమితి సహాయము అనవసరమనియు, తగినంత బలము చేకూర్చుకొన్నదనియు, యూరోపునకు వలసరాజ్యము లవసరమనియు తెల్పెను.

* * *

జెకోస్లవాకియా చుట్టుప్రక్కలనున్న రాజ్యాలతో సహకారం పొందుతూ బెకోస్లావాకియా మధ్యభాగంలో నాయకత్వం వహించియున్నది. ఇప్పుడు జెకోస్లవాకియాను త్రోసివైచి ఫ్రాన్సుగాని, ఇంగ్లండుగాని రష్యాతో పోట్లాటపెట్టుకోడానికి వీలులేదు జర్మనీకి యీ రెండురాజ్యాలు సహాయంచేస్తే రష్యా, జెకోస్లవాకియా, రుమేనియా, టర్కీ, గ్రీసు, యూగోస్లోవియా రాజ్యాలన్నీ యేకమౌతాయి. అప్పుడు ఇటలీ వీరితో కలవవచ్చును.

* * *

#### బ్రిటీషు సామ్రాజ్య పరిస్థితులు.

బ్రిటిషు సామ్రాజ్య పరిస్థితులు క్లిష్టదశయందున్నవి. ఐర్లాండులో డివెలరా చెక్కుటను రద్దుచేసి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనుచున్నాడు. కెనడాలోను, ఆస్ట్రేలియాలోను క్రొత్త మంత్రివర్గములు ఎన్నుకొనబడెను. దక్షిణ ఆఫ్రికాను ఒక ప్రజాస్వామిక రాజ్యంగా మార్చాలన్న వుద్యమం అంకురించుచున్నది. ఈజిప్టు పరిస్థితులు చక్కబడలేదు.

* * *

#### జపాను విజృంభణ.

జపాను విజృంభణ అధికమగుచున్నది. ఉత్తర చైనాలో కొన్ని రాష్ట్రాలను స్వతంత్రంగా యుండడానికి ప్రేరేపించినది. చైనాలో తనస్థానం గట్టిచేసుకుంటేనేగాని రష్యాతో జపాను దీకొనలేదు. చైనాను ఆక్రమించుకొని, ఇండియా ఏషియామైనరు, మధ్యఆశియా, తదితర దేశాలమీదికి పోవలెనని ఎనిమిదిసంవత్సరాల క్రమం జపాను ప్రీమియరు ప్రణాళికను తయారుచేసెనని సర్ జే యింగ్ హసెబెండ్ వ్రాయుచున్నది. యిట్టి పరిస్థితు లొకకవుడు వచ్చినగాని పాశ్చాత్య సమస్యలను గురించి బ్రిటను పూనుకొనుటకు వీలులేదు.

* * *

#### మధ్యధరా సముద్రం.

మధ్యధరా సముద్రంలో బ్రిటిషువారు తమ బలాన్ని వృద్ధిచేసు కొనుచున్నారు. ఈ విషయము మన బ్రిటీషు ప్రభుత్వమువారు వివిధ రాజ్యముల వారితో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరములను, ఫ్రాన్సుదేశముతో గావించుకొనిన ఒడంబడికను ఆక్షేపించుచు ఇటలీ ప్రభుత్వమువారు క్రింకిలేఖను సమితి సంఘమునకు పంపిరి.

"సమితి సంఘమువారికి ఏవిషయము తెలుపక బ్రిటీషు ప్రభుత్వమువారు మధ్యధరా సముద్రమును సంరక్షించు విషయమై ప్రత్యేకపు యేర్పాటులను గావించుట క్రమవిరుద్ధము. సైనిక విషయములందు పరస్పరము సహాయమొనర్చుకొను విషయమై వివిధ రాజ్యములతో ఆలోచన సలుపుట వల్లను శాంతికి భంగకరముగ నుండగలదు."

* * *

#### బ్రిటను మంత్రివర్గపు సమావేశము.

29 తేదీన మంత్రివర్గ సమావేశము జరిగెను. కిరసనాయిల్ ఆంక్ష విషయమై సంప్రతింపులు జరిగెను దేశసంరక్షణము విషయమై గావింపవలసిన ఏర్పాటులు, ఆయుధబలమును వృద్ధిచేయుటకగు ఖర్చులు మున్నగు విషయముల గురించి ఆలోచనలు జరిగినవనియు, ఇందుకు సం॥ నకు దాదాపు 150 మిలియనుల పౌనులు వ్యయపరుపవలసి యుండవలయునని తలంపబడెను.

* * *

రైనులాండు ప్రాంత్యమున జర్మనివారు గావించుచున్న సైనిక సన్నాహములు ఫ్రాన్సు ప్రభుత్వమువారికి ఆందోళన కలుగజేయుచున్నది.

---

## ద్రౌపతి మానసంరక్షణం టాకీ.

---

లక్ష్మీఫిలిం కంపెనివారి ద్రౌపదీ మానసంరక్షణము టాకీ పూర్తికావచ్చు చున్నది. ఫిబ్రవరి మాసాంతమున విడుదల చేయబడునని తెలియుచున్నది ఇందలి రాగిణి సేని, గోపీవాద్యుల నృత్యము అద్భుతముగ యేర్పాటు చేయబడినది ఆ సెట్టివీన, అత్యర్థ్యమును గొల్పు స్పష్టములు కలవనియు, ఉత్తరదేశములోని ఆ సే దృశ్యములను చేర్చుటకు ప్రయత్నించుచున్నారనియు, టాకీ మహల్ వంటి గొప్ప కట్టడములు, శాస్త్రీయ రచనలు తీయబడునని తెలియుచున్నది

---

#### కడప జిల్లాబోర్డు ఎన్నికలు

---

శ్రీ యల్. నారాయణ స్వామి (జస్టిసు) అధ్యక్షులుగ 27 తేది ఎన్నికైరి. కాంగ్రెసువారు పోటీచేయలేదు.

## జార్జి సార్వభౌముని అంత్యక్రియలు

---

స్వర్గీయ జార్జి చక్రవర్తిగారి శవపేటిక వెస్టుమినిస్టరుహాలు గొప్ప ప్రార్థనా మందిరము నుండి పాడింగటను రైల్వేస్టేషనుకు తరలించి తుపాకిమీద గొప్ప పూలకొండుతో తీసుకొనిపోబడెను, అచటనుండి స్పెషలులో విండ్సరు స్టేషనుకరకును తీసుకొని పోబడెను. అచటనుండి రాజమార్గముల వెంట గొప్ప యూరేగింపుతో సెయింటు జార్జి చాపెలునకు 28 తేది తీసికొని పోబడెను. ఇచ్చట ఇంగ్లాండును పాలించిన చక్రవర్తులు, మహారాణుల భౌతిక శరీరములు భూస్థాపితమై యున్నవి. అందును రైము ప్రకారం 2-12 గంటలకు భూశయనము జరిగెను.

వెస్టుమినిస్టరు హాలునుండి బయలుదేరునప్పుడు శవముమీద రాజపతాకము కప్పబడెను. మేరీరాణిగారు ఆ శవముమీద నుంచిన తెల్లని పువ్వులదండ ఆయన శిరస్సు నలంకరించియుండెను. ఆ పూలమాల, చేతులలోని రాజదండము సువర్ణ గోళమును అమరించియుండెను రాజబంధువులు వరుసగా కాలి నడకను ఊరేగింపు వెంట పాదచారులైరి. రాణిగారు బంగారపు గుర్రపు బండిలో కూర్చుండిరి. విదేశముల రాజులుకూడ వచ్చియుండి ఊరేగింపు కొనసాగినది. వీరుల వెంట ప్రతియొక్కరును నల్లని బట్టలు శోకలాంఛనముగా ధరించి నడిచెను.

#### ఆత్మశాంతికి ప్రార్థనలు

రాజుగారి ఆత్మశాంతికై ప్రపంచమందంతట 28 తేదిన ప్రార్థనలు జరుపబడెను.

ఇండియాలో శాస్త్రోక్తముల గావించబడెను.

---

## ఎడ్వర్డు చక్రవర్తి

---

ఎనిమిదవ ఎడ్వర్డు చక్రవర్తిగారు వట్టాభిషేకానంతరం బ్రిటీషు సామ్రాజ్య మంతటను సంచారము చేయుదురని తెలియుచున్నది. 1937 సంవత్సరం డిసెంబరులో ఢిల్లీ దర్బారు జరుగునని [illegible]

#### లక్నో కాంగ్రెసు అధ్యక్షుడు

ఇప్పటికి ఆయా రాష్ట్రీయ సంఘాలు అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. [illegible] యున్నది.

# జమీన్ రైతు

## సప్లిమెంటు


## గుంటూరు ఒంగోలు జిల్లాబోర్డు ఎన్నికలు

---

### కాంగ్రెసు ప్రచారము.

---

చీరాలలో 26 తేదీన చీరాల రంగయ్యగారి అధ్యక్షతన ఎన్నికల ప్రచారమునకై సభ గావింపబడెను. ఆచార్య రంగాగారును, బాపట్ల న్యాయవాదులగు కే. శేషగిరిరావు, యం. కాళిదాసుగార్లు కాంగ్రెసు పూర్వోత్తరములను గురించియు, దాని ఆశయములు, మహిమను గురించియు, దీర్ఘోపన్యాసములు గావించిరి. కాంగ్రెసు పార్టీవారు అసెంబ్లీయందు కావించిన అమూల్యమైన కృషిని గురించి వోటర్లను తెలియజెప్పి జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే వోట్లొసంగి కాంగ్రెసు గౌరవమును దేశీయ గౌరవమును నిలబెట్టవలెనని యుద్బోధించిరి.

* * *

### తెనాలిలో సభ.

25 తేది జయంతిపురము రాజాగారధ్యక్షతన తెనాలిలో సభ జరుపబడెను. కాకుమాని లక్ష్మయ్య చౌదరిగారును, వేదాంతం శంభుశాస్త్రిగారును ఉపన్యాస మిచ్చిరి. దేశమునకై పలుకష్టము లనుభవించి స్వార్థత్యాగమే శరణ్యముగా, సర్వకాల సర్వావస్థలయందును కాంగ్రెసు సేవయే పరమావధిగా మెలగు శరణు రామస్వామి చౌదరి గారికే తమ వోట్ల నొసంగుట ధర్మమని ప్రజలను పురోద్భోధించిరి. ఫిర్కాలో కాంగ్రెసునకే హెచ్చు వోట్లు ఇచ్చుటకు వోటర్లు కృతనిశ్చయులై యున్నారు.

* * *

జి. వి. సుబ్బారావు, సాగి విజయరామరాజు, చెంచయ్య, అయ్యారప్ప వగైరాలు 28 తేదినుండి ఒంగోలు జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించుటకై ప్రచారము చేయుచున్నారు. ఎన్నపెట్టు, కొండేరు, పాండూరు, వేములపాడు, చిలకంపాడు, తక్కెళ్లపాడు, గుమ్మడంపాడు, పంతమాతలపాడు, మైనంపాడు, రెండ్లూరు, విప్పట్లపాడు, దేవరపాలెము, చీమకుర్తి గ్రామములలో సభలు గావించి కాంగ్రెసు అభ్యర్థులకే ప్రజలు ఓట్లు యివ్వవలయునని పురోద్భోధించిరి.

* * *

### కొల్లూరుఫిర్కా

శ్రీయుతులు గద్దె రంగయ్యనాయుడు, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు సభలు గావించి ప్రచారము చేయుచున్నారు. కాంగ్రెసు అభ్యర్థియగు శ్రీ జాగర్లమూడి పటుంబయ్య గారికి విజయము నిశ్చయము.

* * *

---

## పొన్నూరు ఫిర్కా వోటరులారా!

మీ వోటులను ఫిబ్రవరి 6 వ తేదీన కాంగ్రెసు అభ్యర్థి, త్యాగులు, ప్రజాసేవకులు, నిరంతర రైతుసేవా తత్పరులగు **ఆచార్య రంగాగారికే** యిచ్చి కాంగ్రెసు గౌరవమును కాపాడుడు.

---



---

## గుంటూరు, ఒంగోలు
## జిల్లా బోర్డుల ఓటర్లకు

—(•)—

కుప్పుస్వామి చౌదరిగారు కాంగ్రెసు వాతావరణము చూచి, మర్యాదగా ప్రక్కకు తొలగినాడు, జస్టీసుపార్టీ విప్లవ, లాయలిస్టుల మహానుభావుడు కృష్ణయ చౌదరిగారు మాత్రమే మిగిలియున్నారు.

---

## ఫిబ్రవరి 6 వ తేదీన కాంగ్రెసు అభ్యర్థులకే
## వోటు చేయుడు.

—(•)—

దేశసేవకై ఎంతయో త్యాగము చేసి, ఎన్నియో గ్రాణములు సైతము అర్పించిన కాంగ్రెసునకే విజయము చేకూర్చుడు.

—(•)—

## దేశీయ గౌరవమును నిలబెట్టుడు

— —

---

### దుద్దుకూరు ఫిర్కా.

దుద్దుకూరు ఫిర్కా కాంగ్రెసు అభ్యర్థియైన పాటిబండ్ల రంగనాయకులుగారి ప్రచారం మహాజోరుగా సాగుతుంది.

ఒంగోలు తాలూకాలోని నామకః కాంగ్రెసు పేరుపెట్టుకొని భుక్తి గడపుకొనువారు కొందరు మా ఫిర్కాలో కాంగ్రెసుకు ప్రతికూల ప్రచారము చేయుచున్నారు. ఎన్ని కుతంత్రములు చేసినను ప్రజలు అత్యుత్సాహములో కాంగ్రెసు అభ్యర్థిని బలపరచుచున్నారు. కాంగ్రెసు తప్పక జయించగలదు.

—ఒక విలేకరి.

* * *

### సత్తెనపల్లి సభ.

25 తేది రామ మందిరమువద్ద శ్రీయుత రాలిపాటి అప్పయ్య చౌదరిగారధ్యక్షతన సభ జరిగెను. గుంటూరు నుండి వచ్చిన శ్రీయుతులు పరిటాల వెంకటరత్నం, నూకల కృష్ణమూర్తి బి. ఎ. బి. యల్., పోలిశెట్టి ఆదినారాయణ గుప్తా, పూర్ణ చంద్రరావు, తెల్ల రామచంద్ర రావు, లక్ష్మయ్య గారలు కాంగ్రెసు అభ్యర్థులకే వోట్లు ఒసంగవలయునని ఓటర్ల నుద్బోధించిరి.

* * *

## ఒంగోలు జిల్లాబోర్డు

---

నలుగురు పోటీలేక ఎన్నుకొనబడుట.

---

వినుకొండ సర్కిలు.
యస్. గోవింద రాజులుగారు.

ఒంగోలు సర్కిలు.
పి. బుచ్చప్ప నాయుడుగారు.

ఒంగోలు సర్కిలు స్త్రీ స్థానము.
శ్రీమతి గోగినేని భారతీదేవిగారు.

అమ్మనబ్రోలు సర్కిలు.
టి. పిచ్చిరెడ్డిగారు.

---

### జస్టీసు గుసగుసలు.

కుప్పుస్వామిగారు తప్పుకొనడంవల్ల జస్టీసువారిలో కలకలం బయలుదేరింది. జస్టీసు అభ్యర్థులు తాముకూడా ఎందుకు విత్‌డ్రా చేసుకొని గౌరవం కాపాడుకో గూడదని గుసగుసలాడుచున్నారు. 6 తేదిలోగా గూడుపుఠాణీ బయటపడుతుంది.

—ఒక విలేకరి.

## పొన్నూరు ఫిర్కా

# ఓటరులకు విజ్ఞప్తి.

న. మల్లయ్య (సెక్రెటరి, జిల్లా రైతు సంఘము)

—(:)—

### 1933, 34, 35, సంవత్సరాలలో భూమి శిస్తు తగ్గుటకు, తగ్గించుటకు కారణమేమి?

నిర్భయుంగా, పట్టుదలతో; ప్రభుత్వమే దద్దరిల్లునట్లు, రైతురక్షణ యాత్రల చేయుట, ఆచార్య రంగాగారు వారిలను చరులు జైలునకైన పోవుటకు సంసిద్ధులగుటయే!

కాని శాసనసభలందు శిస్తు తగ్గుదల చేయవలెనని తీర్మానములు చేసి, మరుక్షణాన్నే ప్రభుత్వముతో సయ్యాటలాడుచున్న ప్రభుత్వోద్యోగులకు విందులు చేయుచున్న శ్రీ కృష్ణయ్యచౌదరిగారు, వారి పార్టీవారు కానే కాదు గదా!

### 1935 సం॥లో ప్రభుత్వం గుంటూరుజిల్లా రైతులమీద వేయదలచిన రూపాయికి మూడణాల అదనపు పన్నుకు వాయిదా వేయించిన దెవరు?

సాహసంతో, అన్నిటికి తెగించిన, ప్రపంచసౌఖ్యాల తెంచుకొనిన సర్దారు సీతారామశాస్త్రి ప్రభృతులు, రైతుల సేవింప కంకణము దాల్చిన జిల్లా రైతు సంఘము గ్రామ గ్రామములందు తెల్పుటవలన ప్రభుత్వం భయమందినది గాని, అట్టి రైతుదండుల నేర్పరచి నడపిన శ్రీరంగాగారు భారతదేవి గారల రైతుజన బలముజూచి ప్రభుత్వం వెనుకంజ వేసినది గాని,

లేక, అన్ని మర్యాదలను ప్రభుత్వానికి యిచ్చి పుచ్చుకొంటూ, ప్రభుత్వానికి అంటీ అంటని నామమాత్రపు రైతు మాటలు తెల్పుచుండిన శ్రీ కృష్ణయ్య చౌదరిగారి ప్రయత్నము కాదే! ఎచ్చటనో కౌన్సిలులోను, రివిన్యూ సభ్యునితోను మెల్లమెల్లని, చల్లచల్లని ఉపన్యాసాలు చేసినంత మాత్రాన, ప్రభుత్వం ప్రజలకు లొంగలేదు.

ఏకే, ఇరవైఐదు జిల్లాల రైతుజనుల చేత, రైతుదండుల ద్వారా, రైతురక్షణ యాత్రలందు గుంటూరుజిల్లా రైతుల మీద అధనపు పన్నులు వేయరాదని శ్రీ రంగాగారు ప్రచారం చేయడం హెచ్చు బలిష్టమైన ఆందోళనా ఫలప్రదమైన తిరుగుబాటా?

లేక, శాసన సభలయందు, ప్రజల కిట్టి మైమగపు కల్గించుటకు అటు ప్రభుత్వానికి బాధ కల్గించజాలని ప్రభుత్వాన్ని లొంగదీయజాలని ఉపన్యాసాలు విజ్ఞప్తులద్వారా శ్రీ కృష్ణయ్య చౌదరిగారు విన్నవించుటయా?

ఇంతకు యిరవైయైదు జిల్లాలలోని రైతుల వాక్కా ప్రభుత్వాన్ని వంగదీసినది?

లేక, కౌన్సిలులోను, ప్రభుత్వవిందుల నారగించు భవనాల్లోను, శ్రీ కృష్ణయ్య చౌదరిగారి మందహాసపు పల్కులా?

వాస్తవంగా, ప్రభుత్వాన్ని ధిక్కరించుచున్న, శ్రీ రంగాగారి రైతు ఆందోళనమా?

లేక ప్రభుత్వపు దయా దాక్షిణ్యములందు విశ్వాసముంచి ఈ ప్రభుత్వమునాశ్రయించుచున్న శ్రీ కృష్ణయ్య చౌదరిగారి బుల్లిబుల్లి కబుర్లా?

### మాగాణి రైతులకు మేలొనర్చినది యెవ్వరు?

పెద్ద వడ్లపూడి, రేపల్లెపత్ర, అప్పాపురం ప్రాజెక్టుల క్రింద, 60000 యకరాల భూమిని క్రొత్తగా మాగాణి క్రిందకు తెచ్చింది తెస్తున్నది శ్రీ ఆచార్య రంగాగారు, వారి మిత్రులగు కీ॥ శే॥ శ్రీ పింగళి సూర్యనారాయణ పంతులుగారు.

శ్రీ కృష్ణయ్య చౌదరిగారి వలన వొక్క యకరం క్రొత్తగామాగాణి కాబడలేదు. పైగా ఎవ్వరో చేయించిన పనులకై తాము పురోహితుల మంటున్నారు వారు, వారి బృందము.

రైతులచేత, అధనపు పన్నుల నెదరించుమా, పిటీషనుల తీర్మానముల పంపించుట హెచ్చు లాభకారి యాన్యా?

గుంటూరుజిల్లా రైతులు, సత్తెనపల్లిలో (5000 రైతులు) రేపల్లె, వంగోలు తెనాలి, మాచర్ల, గుంటూరులందు ప్రభుత్వమునకు అధనపు పన్నులు వేయుట అధర్మమని ఘంటాపథంగా ద్రోహాకరం అన్నారు శ్రీ రంగాగారు.

1921 లోనే జాతీయవాదిగా మారిపోయి, ప్రభుత్వోద్యోగాన్ని చేయరాదని స్థిరపరచుకొన్నారు.

1923 లో ఇంగ్లాండునుండి రాగానే, కాంగ్రెసులో చేరినారు శ్రీ రంగాగారు.

అఖిలభారత రైతు సంఘాన్నేర్పాటు చేసి, రైతులకే రాజ్యాధికారం సంపాదించాలని పాటుపడుతున్నారు శ్రీ రంగాగారు.

శ్రీ ఆచార్య రంగాగారి రైతువుద్యమం దేశమంతటా ప్రాకిపోతున్నది.

ప్రజాభీష్టాన్ని కాలదన్ని, బ్రిటిషు సామ్రాజ్యాన్ని బలపరుస్తూ స్వరాజ్యోద్యమాన్ని నిరసింపచేస్తూ, గుంటూరు జిల్లా హృదయం రాజభక్తి పూరితమని జిల్లా అన్నిమెడల వందలకొలది విందులు వినోదాలతో సభలకేసి పుణ్యం కట్టుకున్నారు శ్రీ కృష్ణయ్య చౌదరిగారు.

1921 లోనే గాంధిమహాత్ముని పటాన్ని పొన్నూరు రథం మీదనుండి తీసి కుప్పగూట మీద పారవేసిన పుణ్యం కృష్ణయ్యగారికి పట్టింది.


1921,22 లో తెనాలి, యడ్లపల్లి, పొన్నూరులందు జరిగిన కాంగ్రెసు సభల భగ్నమొనర్చుటకు, కాంగ్రెసు పెత్తందారుల అవమానపరచుటకు నాయకత్వం గట్టారు శ్రీ కృష్ణయ్యగారు.

గోడచాటున మంత్రాంగం చేసి, రైతువుద్యమాన్ని నిరసింపజేసి, ప్రభుత్వాన్ని బలపరచడానికై రాష్ట్రీయ రైతు సంఘాన్నొకదాన్ని లేవనెత్తుతున్నారు శ్రీ కృష్ణయ్య చౌదరిగారు.

శ్రీ కృష్ణయ్య చౌదరిగారి రైతుతత్వాన్ని రైతులంతా "వద్దు, మాకొద్దు" అంటున్నారు యీ జిల్లాలన్నిట.

---


## 1935 ఫోర్డు V. 8 కారులు, ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో పరుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

నెల్లూరు ఏజెంట్లు:—ఎ. రాఘవయ్య అండ్ సన్స్, ట్రంకు రోడ్డు, నెల్లూరు.

## చీనీ నిమ్మ మొలకలు

మూడు సంవత్సరముల వయస్సుగలవి చీనీ, మంచినిమ్మ మొలకలు వెంకటగిరి తాలూకా తిర్థంపాటు గ్రామమునుంచి సప్లయి చేయబడును. నెల్లూరులో బస్సు స్టాండు దగ్గరక్రింది రేట్లుకు డెలివరి చేయబడును. కావలసినవారు జమీన్ రైతు ప్రెస్, మేనేజరు, నెల్లూరు అడ్రసునకు వ్రాయవలెను.

చీనీ లేక గజనిమ్మ మొలక 1 కి రు 0—6—6.
మంచినిమ్మ మొలక 1 కి ... 0—5—0.

పెట్లూరు గోవిందరెడ్డి.

## బ్రాహ్మీ ఆమలక తైలము

మానసిక, శిరోవ్యాధుల మంత్రముచలె నశింపజేసి నేత్రములకు మిక్కిలి హితమును బుద్ధికి చురుకుదనమును వృద్ధిపొందించును 4 ఔన్సులు వెల 1-కి 12 అణాలు మదరాసు పోస్టు ఖర్చులు సహా. శుక్ల దోషముల నివారించి, మంచి బలమును, ఉత్సాహమును వీర్యవృద్ధిని కల్గించును. దబ్బి వెల రు 1—4—0 2 దబ్బీలు చాలును. గులాబీ శైత్యమూ సులభముగా హరింపజేసి సుఖనిద్రను గల్గించుటలో అత్యుత్తమమయినది. దబ్బి 8 అణాలు.

ప్రజామిత్ర ఆయుర్వేద ఫార్మసి,
చంకలూరు, దుర్గాభవానీ, గుంటూరు

## గంజాం జిల్లా కఱవు

కఱవు పీడితుల యాత్రలు

(స్వ. విలేఖరి)

జిల్లా కలెక్టరు గారిని సందర్శించుటకు తే 11-1-36 దీన జిల్లా రైతుసంఘ కార్యదర్శి అగు దుశ్చర్ల సూర్యనారాయణ రెడ్డిగారు, గాతులచ్చన్న గార్ల నాయకత్వమున వేనవేల రైతాంగము యాత్రలు చేయుచూ బెర్హంపురములో మకాము చేసియున్న జిల్లా కలెక్టరు వారిని దూమ వద్ద కెళ్ళి ... చాలా గా అన్ని దిక్కుల నుండి ఆ ... వచ్చిన యాత్రల్నయూ ... చాలా గా ... పాటలు పాడుచూ కఱవు, ... చేయుచూ పట్టణ ముఖ్య వీధులగుండా సుమారు మైలుదూర మందున్న కలెక్టరు వారి బంగళా మధ్యాహ్నము 3 గంటలకు చేరి, జనసమూహము అర మైలుకు పైగా సాగియుండెను. ప్రజలయొక్క ఆర్తనాద ములను వినిన వెంటనే దూరమున వచ్చుచున్న జన సమూహమును చూచిన వెంటనే పోలీసు సబ్ ఇన్స్పెక్టరు ముందుగా వచ్చి సమూహమును గేటువద్దనే ఆపుమందగా కలెక్టరుగారు అచ్చో టుకే ఏతెంచిరి. జిల్లా రైతుసంఘ కార్యదర్శి గారు అంకటు జనాన్ని ... పెట్టి విజ్ఞప్తిపత్ర మును కలెక్టరు వారికి అందజేసిరి.

కఱవు బాధితులయొక్క కష్టములను అవ సరములనూ నాయకులు చెప్పగా పాశల్యముగా విని ప్రథమమున జమీందారీలో ఒల్లాక్రియము లను ... ఇట్టి అనర్థమునకు ... విచారమును వెలిబుచ్చి యీ దిగువరీతిగా కలె క్టరు సమాధాన మొసగిరి. ... చెరువుల మరమ్మతుల పనులు ... జమీందారులకు ఒత్తిడి చేసెదననియూ, నా వెంటనే ... P. W. D. వారి ద్వారా ... చేయించెద ననియూ, ... నియామకములు ... ప్రకటించి వారి వారి జనానికి ... కఱవు నివా రణ ... మంచినీటి ... దీని ద్వారా ... ప్రభుత్వము వారు ... కొనవచ్చును, ... ఉప్పు ... ఇదివరకున్న దానిని 25/- సమయముపట్ల ... పది లక్షల ... వారిని అధికము ... ప్రయత్నించెదనని యు సాహా కార్ల ... ప్రస్తుతము ... అధికారమును వినియోగించి ప్రయత్నించెద ననియు ... ధరలు తగ్గుటకు ... చేయకుండా బజారు ధర ... చేసెదననియూ, ప్రస్తుతము గంజాం జిల్లాలోవున్న యీనెల తే 20 రెండుగా భాగించ బడునవియూ, శ్రీ కాకుళం డివిజను బోర్డు తన పాలనములోనికి రానున్న దనియూ, అవసరమైన పనులన్నియూ బోర్డు ద్వారా ముఖ్యముగా ... ధనికుల వద్దనుండి కూడా ధనమును వసూలుచేసి కఱవు నివారణ నిధిని ఏర్పరచెదననియూ ... కల్లిని ... కూడా ప్రయత్నించేటు అప్పుల ... ఆరీతిగా అన్ని విధములచే వీలైనంత త్వరలో కఱవు నివారణమయ్యేటట్లు ప్రయత్నించెదననియు నుడువుచూ కఱవు బాధితుల యెడల తమకుగల సానుభూతిని ప్రకటించిరి.

తదుపరి సమూహమంతా కృతజ్ఞతా పూర్వక ముగా కలెక్టరువారి వద్ద శెలవుపుచ్చుకొని వారి బసకు ఎదురుగావున్న మైదానముపై సభచేసిరి. అందు శ్రీ దుశ్చర్ల సూర్యనారాయణ రెడ్డిగారు కలెక్టరుగారు ఒసగిన సమాధానమును జనాని కందరికి విపులముగా బోధపరచి రితని దీక్ష వుప న్యాసమును యిచ్చిరి. శ్రీ గౌతులచ్చన్న గారు ప్రస్తుత పరిస్థితులలో కార్మిక కర్షకుల కర్తవ్యము గూర్చియు రైతువుద్యమ తత్వము గూర్చియు ప్రజాశక్తి గూర్చియూ, సంఘాల ప్రాముఖ్యత గూర్చి వుపన్యసించిన తరువాత సభ ముగింప బడెను.

పల్లె వాసులందరు అధిక ఉత్సాహముతో వారి వారి పల్లెలకు పోయిరి.

---

వైద్యరత్న

పండిత డీ. గోపాలచార్యులు వారి

# జీవామృతము




ఆరోగ్యప్రదాయిని దీనివాడుటవల్ల

బలహీనులకు బలమును ... పటుత్వ మును, నిద్రాహీనులకు సుఖనిద్రయు, రోగుల ప్రోగుకు ... మందాగ్ని ... కలవారికి ఉల్లాసమును ... శక్తిలేనివారికి జఠరదీప్తియు, రక్తహీనులకు ... రక్తము, ... శక్తియు. ... వారికి ... మెదడు ... కలుగును. స్త్రీ పురుషులెల్లరు ... ఎల్లకాల ములందును ... దివ్యమైన టానిక్కు. ... జిల్లాలో ఎల్లప్రదేశములందును దొరకును.

ఆయుర్వేదాశ్రమము,

151, గోవిందప్పనాయకవీధి, తపాలుపెట్టె 287, మద్రాసు.

---




త్వరలో ప్రదర్శింపబడును.

ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

(క్రొత్త హాలులో)

మదన్ థియేటర్సు, లిమిటెడ్, కలకత్తా, వారిచే తయారుచేయబడిన

నూతన తెలుగులో మాట్లాడేఫిలుం

## శ్రీ రాణీ ప్రమీల

లేక

ప్రమీలార్జునీయం

చేసికొని ఎదురుచూడుడు.

పవిత్ర కరమైన పాండవుల చరిత్ర — స్త్రీల పరిపాలనా వైభవములను సాహస సద్గుణములను బోధపరచు సత్య దేశ చరిత్ర — విద్య నేర్చిన స్త్రీలు పురుషుల కింకరమాత్రమును తీసిపోరను నీతిని బోధించు నిజదృశ్యము. మనోహరములగు మాటలు — పాటలు — బాల గోపాల మానందింప దగినది. ఆనందదాయకము.

ఇందు దివ్య భవనములు రమణీయ ఛాయాచిత్రములు (ట్రిక్ సీనులు) వనీమణుల సుందరపు స్వరూపము, మనోజ్ఞములగు తగిన యలంకార వైభవములు అసమానములు. కని, విని ధన్యులు కండు!

ఆంధ్రలోకమునకు ముదముగూర్ప త్వరలో వెలువడనున్నది.

# లక్ష్మి ఫిలిమ్సువారి

# ద్రౌపతి మానసంరక్షణము

ప్రఖ్యాతిగాంచిన బొంబాయి ఫిలింసిటీ స్టూడియోలో అత్యద్భుతమైన సెటింగులతో తయారగుచున్నది.
తెలుగుటాకీ 'ప్రపంచమునకు తలమానిక'మగు దీనియందలి నటీనటకులు!!
అఖిలభారత నటకావతంసమని శ్రీ రవీంద్రనాథకవి మహాశయునిచే పేర్కొనబడిన
నాట్యకళా ప్రపూర్ణ బళ్లారి. టి. రాఘవాచార్యులవారు

నటకులు.
మాధవపెద్ది వెంకట్రామయ్యగారు
వైతా గోపాలంగారు
వి. వి. సుబ్బయ్యగారు
బుడాకనక మండకేశ్వర రావుగారు
పారుపల్లి సుబ్బారావుగారు
డాక్టరు. సివరామ కృష్ణయ్యగారు
యస్. రంగస్వామి అయ్యంగారు (బెంగుళూరు)
కె. హెచ్. దాస్ చౌదరిగారు
మంత్రవాది శేషయ్యగారు
నందా మార్కండేయ శర్మగారు
జొన్నవిత్తుల సత్యనారాయణగారు
చలపతిరావు బి. ఏ.
సుబ్రమణ్యం
టి. సుబ్రమణ్యం
యం. రాజారావు




శ్రీమతి పద్మావతిగారు
,, సీతాదేవిగారు
మిస్. సురభి కమలాబాయి (బొంబాయి)
,, లీలాబాయి
,, శ్రీహరి
,, సుభద్ర
,, వెంకటలక్ష్మి మొదలగు నటీమణులు.
ఏ. టి. రామానుజులు (గాత్రము)
గున్నయ్య (హార్మోనియం)
నారాయణ (తబ్లా)

For Booking Apply to:—
Lakshmi Films Ltd.,
*3/7 Thata Muthiappan Street,*
**G. T. Madras.**



## పల్లి స్పెషలిష్టు సి. ఏ. కె. చార్యాగారి
## ధాతుబలా, తాపగళ
## రిజిష్టరు మందులు.



ధాతుబల:—ఇంద్రియ పటుత్వమును, మంచి ఉత్సాహశక్తిని కలిగించును.
6 ఔన్సుల సీసా రు 1—8—0.

తాపగళ:— సర్వ జ్వరములను త్వరలో వదలి (రిజిష్టరు) ద్చుటయందు అమూల్యమైనది.
30 మాత్రలసీసా రు 1—4—0

శూల గజకేసరి:—దీర్ఘములగు కడుపునొప్పి (రిజిష్టర్డు) వ్యాధులచే కృశించువారలకు త్వరలో ఆరోగ్యము ను చేకూర్చునది.
30 మాత్రల సీసా రు 2—12—0

డి. తిరుమల ఆయుర్వేదిక్ ఫార్మసి,
చిలకపాడు, ముద్దులూరుపోస్టు, గుంటూరుజిల్లా.



## రతిమాత్రలు



స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చుటకివియే!

ఇందు రస విషాదుల చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత కామాలికలలో గొప్ప యోగీశ్వరులవద్ద గ్రహించి మూలికలను లోకములో లేకుండజేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపనశక్తి కలిగించుటకు సంతానప్రాప్తి లేని స్త్రీలకు పుత్రులను పెట్టుటకు ప్రయత్నించి ఈమహారోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా! గుణముకేనిచో డబ్బు వాపసు చేయుము. అరగంటలో వీర్యమును రాయిగలేకేసి రమించుటకు ఉల్లాసము కలుగజేయుటలో గ్యరంటైపనికిరావు. చూచెదరేల వ్రాయుము.

డాక్టరు
ఏ. సాంబమూర్తి.
చిరాలా.

60 మాత్రలు 5-0-0
శాంపిల్కు 30 మాత్రలు రు. 3-0-0


## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము ఎన్నికలు.

ఆంధ్ర రాష్ట్రమునుండి లక్నో కాంగ్రెసునకు ఎన్నుకోనబడిన ప్రతినిధుల సమావేశము 25 వ దిన కాకినాడలో జరిగి శ్రీయుతులు టంగుటూరు ప్రకాశం, డా॥ పట్టాభి సీతారామయ్య, దండు నారాయణ రాజు, బులుసు సాంబమూర్తి, బెజవాడ గోపాలరెడ్డి, మద్దూరి అన్నపూర్ణయ్య, కొన్నటి విశ్వనాథం గారలు ఎన్నుకోబడిరి.

కార్య నిర్వాహక వర్గము.

శ్రీయుత టంగుటూరు ప్రకాశం గారధ్యక్షులుగ యెన్నుకోనబడిరి. బాలిటోటు పద్ధతి ప్రకారం యీ దిగువ వివరింపబడిన వారలు కార్యనిర్వాహక వర్గముగా నుండి పనిచేయుటకు ప్రకాశంగారు నిర్ణయించిరి.

బులుసు సాంబమూర్తిగారు (జనరల్ కార్యదర్శి) దండునారాయణ రాజుగారు (కార్యదర్శి) బెజవాడ గోపాలరెడ్డిగారు కార్యదర్శి కొన్నటి విశ్వనాథంగారు (కోశాధికారి,) డాక్టరు భోగ పట్టాభి సీతారామయ్యగారు, కల్లూరి సుబ్బారావు, కాశీనాథుని నాగేశ్వరరావు, గద్దె రంగయ్యనాయుడు, మల్లిపూడి పళ్ళంరాజు, శ్రీమతి కమలాదేవి, పొణకా కనకమ్మ, పిడికిటి రామ కోటయ్యగారలు. మరిరెండు స్థానములలో ఎవరిని చేయునదియు తరువాత నిర్ణయింపబడును,

యం. ఎం. గూర్చి రెండవ (8) జిల్లా మహాసభలను గురించి (4) కార్యదర్శి తెమ్పు యితర విషయములు.

గండవరపు హనుమారెడ్డి,
ప్రధాన కార్యదర్శి.

### లక్నో కాంగ్రెసు అధ్యక్షత

గాంధి మహాత్ముడు, భో॥ సీతారామయ్య జవహర్లాల గారల పేర్లు లక్నో కాంగ్రెసు పుర పాదింప బడెను. వోట్లు సైకోనబడి ఆ. భా. కాంగ్రెసు కార్యాలయమునకు పంపుచుటకై పంపబడెను.

## ఉదయగిరి తాలూకా రైతు మహాసభ

ఫిబ్రవరి 16 వ తేదీన చుంచులూరులో

అధ్యక్షులు.
బి. గోపాల రెడ్డిగారు
ఉదయగిరి మహాసభ 9 తేది గాః 16 గేదవ జరుగును.

## జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక సభ.

ఫిబ్రవరి నెల తే 2 ది జిల్లా కాంగ్రెస్ కార్య నిర్వాహక సభ సాయంకాలము ఘం 8 లకు కొండటూరు గ్రామములో జరుగును. సభ్యులు కొండటూరు గ్రా[illegible] పోస్టు [illegible] గు చరుదులు ఏర్పాటు చేయబడును. [illegible] ప్రార్థన

చర్చ విషయములు.

(1) [illegible] కాంగ్రెస్ ఎన్నికలు
(2) [illegible]